# దక్షిణాదిలో 'షాండీలు'.. ఉత్తరాదిలో 'హాట్ బజార్లు'

**వ్యవసాయ మార్కెటింగ్ అంటే రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్లకు చేరవేయడం, సరైన ధరలకు అమ్ముకోవడానికి అవసరమయ్యే సౌకర్యాలు. క్రమబద్ధ మార్కెట్లు అన్నదాతలకు మేలు చేకూరుస్తున్నాయి. అక్రమ వ్యాపారుల పద్ధతులకు చెక్ పెడుతున్నాయి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు, లక్షణాలు, లోపాలు తదితర వివరాలు సంక్షిప్తంగా...**

**వ్యవసాయ మార్కెటింగ్ ఆవశ్యకత**

1. ఆహార పదార్థాలు దేశమంతటా పంపిణీ చేయడానికి మార్కెటింగ్ సౌకర్యాలు అవసరం
2. పరిశ్రమలకు ముడి పదార్థాలు సమకూర్చేందుకు మార్కెటింగ్ సౌకర్యాలు అవసరం
3. గిట్టుబాటు ధర లభించినప్పుడే రైతు ఉత్పత్తిని కొనసాగిస్తాడు. కాబట్టి మార్కెటింగ్ సౌకర్యాలు అవసరం. దీని కోసం గిడ్డంగులు, రవాణా, గ్రేడింగ్, సమాచారం మొదలగు సౌకర్యాలు అవసరం

**వ్యవసాయ మార్కెటింగ్ దశలు**

వ్యవసాయ మార్కెటింగ్ ప్రక్రియలో
1. అసెంబ్లింగ్,
2. తారతమ్య నిరూపణ,ప్రామాణీకరణ,
3. ప్రాసెసింగ్,
4. అంతిమ వినియోగదారులకు చేరవేత

అనే నాలుగు ప్రధాన దశలున్నాయి.

1. Assembling– వేర్వేరు స్థలాల్లో రైతు పండించిన పంటను ఒకే చోటుకు చేర్చడం
2. Grading – పంట నాణ్యతను బట్టి వేరు చేయడం
3. ప్రామాణీకరణ– వేరు చేసిన ఉత్పత్తిని వరుస క్రమంలో అమర్చడం
4. Processing – వ్యవసాయోత్పత్తులను వినియోగానికి అనుగుణంగా మార్చడం
5. Packing – ప్రాసెసింగ్ చేసిన పంటను కొంత కాలం నిల్వ ఉంచడానికి ప్యాకింగ్ చేస్తారు
6. పంపిణీ– ప్రాసెసింగ్ చేసిన పంటను టోకు, చిల్లర వ్యాపారులకు చేర్చడం

**విక్రయం కాగల మిగులు**

- రైతు తాను పండించిన పంటలో స్వయం వినియోగం, విత్తనాలు ఇతర అవసరాలకు సరిపోగా మార్కెట్‌లో అమ్మడానికి మిగిలిపోయిన వ్యవసాయ ఉత్పత్తిని 'విక్రయం కాగల మిగులు' అంటారు. దీన్ని రైతు మార్కెట్‌కు తరలించి అమ్ముకుంటాడు.

**వ్యవసాయ మార్కెటింగ్**

- విక్రయం కాగల మిగులును సరైన ధరకు అమ్ముకోవడానికి వ్యవసాయదారుడికి కల్పించిన సౌకర్యాల కల్పనే 'వ్యవసాయ మార్కెటింగ్' అంటారు. ఇందులో రవాణా సౌకర్యాలు, సమాచార వ్యవస్థ, గిడ్డంగుల సదుపాయాలు మొదలగు అంశాలుంటాయి.

**వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ లక్షణాలు**

1. **ప్రాథమిక మార్కెట్లు:** వీటినే దక్షిణాది రాష్ట్రాల్లో 'షాండీలు' అంటారు. ఇవి గ్రామ సంతలు. వీటిని 'స్థానిక మార్కెట్లు' అని కూడా పిలుస్తారు. ఉత్తరాది రాష్ట్రాల్లో హాట్ బజార్ అంటారు. ప్రస్తుతం ప్రాథమిక మార్కెట్లు 27,294 ఉన్నాయి.
2. **ద్వితీయ మార్కెట్లు:** వీటిని టోకు లేదా అసెంబ్లింగ్ మార్కెట్లు అంటారు. మండీలు, గుంగ్‌లు ఈ రకంలోకి వస్తాయి. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో వీటిని నిర్వహిస్తారు. ఈ మార్కెట్లలో చాలా మంది మధ్యవర్తులు లేదా దళారులు పనిచేస్తూ ఉంటారు. ప్రస్తుతం ద్వితీయ మార్కెట్లు 4,145 ఉన్నాయి.
3. **అంతిమ మార్కెట్లు:** ఈ రకం మార్కెట్లు సాధారణంగా పెద్ద పట్టణాల్లో, నగరాల్లో ఉంటాయి. వీటి వ్యాపార పరిధి ఒక రాష్ట్రం అంతకంటే ఎక్కువ ప్రాంతాలకు విస్తరించి ఉండవచ్చు. ఇవి అంతిమంగా వస్తువును వినియోగదారులకు చేరవేసే మార్కెట్లు. అలాగే వ్యవసాయ ముడి పదార్థాలను ప్రాసెసింగ్ యూనిట్లకు చేరుస్తాయి.
4. **సంతలు:** ప్రముఖ యాత్రా స్థలాల్లో పండుగ దినాల్లో వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం కోసం సంతలు ఏర్పాటు చేస్తారు. ఈ సంతల్లో పశువుల విక్రయం కూడా జరుగుతుంది.
5. **క్రమబద్ధ మార్కెట్లు:** మార్కెటింగ్‌లో అక్రమ పద్ధతులు, మోసాలు జరగకుండా రైతులకు సరైన ధరలు లభించే లక్ష్యంతో ఏర్పాటు చేసినవే క్రమబద్ధ మార్కెట్లు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి మార్కెట్లను నెలకొల్పడానికి చట్టాలు చేశాయి.
6. **సహకార మార్కెట్లు:** రైతులే సహకార సూత్రం ప్రాతిపదికన సహకార మార్కెటింగ్ సంఘాలు ఏర్పరచుకొని తమ ఉత్పత్తులను విక్రయం చేస్తే వారికి సరైన ధర లభిస్తుంది. దళారుల ప్రాబల్యం తగ్గుతుంది. భారత వ్యవసాయ రంగంలో పరిస్థితులకు, మార్కెటింగ్ సమస్యలకు సహకార మార్కెటింగ్ ఉత్తమ పరిష్కారం.



**భారత మార్కెటింగ్ వ్యవస్థలో లోపాలు**

- గిడ్డంగులు, రవాణా సౌకర్యాల కొరత, పరపతి తగినంతగా లభించకపోవడం
- దళారీ వ్యవస్థ, మండీల్లో అక్రమ పద్ధతులు, నాణ్యత నిర్ణయించే వసతులు లేకపోవడం
- మార్కెట్ సమాచారం పంపణీలో లోపాలు, అధిక మార్కెట్ చార్జీలు మొదలైన లోపాలు రైతులకు ఇబ్బందికరంగా ఉండేవి.
- గ్రేడింగ్, ప్రామాణిక సౌకర్యాల కొరత, కొలతలు, తూనికల్లో లోపాలు.
- వ్యవసాయదారుల నిరక్షరాస్యత
- వ్యవసాయ పరపతి సదుపాయాలకు, మార్కెటింగ్ సదుపాయాలకు మధ్య సమన్వయం లేకపోవడం

## నివారణ చర్యలు

1. **గిడ్డంగుల సౌకర్యం:** ప్రభుత్వ, ప్రైవేటు, సహకార రంగంలో గిడ్డంగులు నిర్మించి క్రమంగా వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సామర్థ్యాన్ని పెంచడం జరిగింది. కేంద్ర గిడ్డంగుల సంస్థ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థలు, భారత ఆహార సంస్థల ఆధ్వర్యంలో అనేక గిడ్డంగులు నిర్వహిస్తున్నారు.
2. **రహదారుల నిర్మాణం:** దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాలకు రోడ్ల నిర్మాణం జరిగింది. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో రోడ్ల రవాణా సౌకర్యం పెంచారు. రైల్వేల సామర్థ్యం పెరిగింది. ప్రధాన మార్కెట్లను గ్రామాలకు కలుపుతూ లింక్ రోడ్లను నిర్మించారు.

- 2000లో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ప్రారంభించారు. 500కు మించి జనాభా ఉన్న 1,60,000 నివాస ప్రాంతాలన్నింటికి రహదారి సౌకర్యం కల్పించడం ఈ పథకం ఉద్దేశం.

3. **గ్రేడింగ్, ప్రామాణీకరణ :** వ్యవసాయ ఉత్పత్తుల (గ్రేడింగ్, మార్కెట్) చట్టం 1937 కింద నెయ్యి, పిండి, గుడ్లు మొదలైన వస్తువుల కోసం గ్రేడింగ్ స్టేషన్లు, ఏర్పాటు చేయడం జరిగింది. 2020, మార్చి నాటికి 224 రకాల వ్యవసాయ వస్తువులు, అనుబంధ వస్తువుల కోసం గ్రేడింగ్ నాణ్యతా ప్రమాణాలు నిర్ధారించారు. పప్పు ధాన్యాలు, తృణ ధాన్యాలు, ముఖ్యమైన నూనెలు, పండ్లు, కూరగాయలు మొదలైన ఉత్పత్తులకు కొన్ని సగం ప్రాసెసింగ్ చేసిన వస్తువులకు అగ్‌మార్క్ నాణ్యతా ప్రమాణాలు వర్తిస్తాయి.

- 30 రకాల ఆహార ధాన్యాలు, అనుబంధ ఉత్పత్తులకు 15 రకాల పండ్లు కూరగాయలు, 17 రకాల నూనెగింజలకు, 19 రకాల నూనెలకు, కొవ్వు పదార్థాలకు ప్రమాణాలు వర్తిస్తాయి.
- గ్రేడింగ్ చేసిన వ్యవసాయ వస్తువులపై అగ్‌మార్క్ గుర్తు ముద్రించారు. దీనికి సంబంధించిన పరీక్ష నిర్వహించడం కోసం నాగపూర్‌లో కేంద్ర నాణ్యతా నియంత్రణ ప్రయోగశాల, ఇతర ప్రాంతాల్లో 11 ప్రాంతీయ ప్రయోగశాలలు ఏర్పాటు చేశారు.
- ముంబయి, న్యూఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, కాన్పూర్, కొచ్చి, గుంటూరు, అమృత్‌సర్, జైపూర్, రాజ్‌కోట్, భోపాల్ నగరాల్లో ఈ ప్రాంతీయ ప్రయోగశాలలున్నాయి.
- ఇవి వ్యవసాయ ఉత్పత్తుల రసాయన విశ్లేషణ, మైక్రో బయోలాజికల్ విశ్లేషణ చేస్తాయి. దేశంలో 1,410 గ్రేడింగ్ ప్రయోగశాలలు పని చేస్తున్నాయి. వీటిలో 105 రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణలో ఉన్నాయి. 10 సహకార రంగంలో ఉన్నాయి.

**క్రమబద్ధ మార్కెట్లు:** 2020–21 ఆర్థిక సర్వే ప్రకారం వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ సంఘాల చట్టం కింద దేశవ్యాప్తంగా 7,320 క్రమబద్ధ మార్కెట్లు పనిచేస్తున్నాయి. వీటిలో 2,477 ప్రధాన మార్కెట్లు, 4843 ఉపమార్కెట్ యార్డులు.

- దేశంలో మొత్తం వ్యవసాయ ఉత్పత్తుల్లో 80 శాతం క్రమబద్ధ మార్కెట్ల ద్వారా విక్రయిస్తారు. వీటి వల్ల రైతులు వ్యాపారుల అక్రమ పద్ధతుల వల్ల మోసపోకుండా తమ పంటలను సరైన ధరకు విక్రయించి ప్రయోజనం పొందగలుగుతున్నారు.

**సహకార మార్కెట్లు:** వ్యవసాయ పరపతి, మార్కెటింగ్ సేవలను రెండింటినీ అందించేలా బహుళార్థక సహకార సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది.

- జాతీయ స్థాయిలో నాఫెడ్ 1958 సంస్థ నెలకొల్పారు. దీని ద్వారా అనేక వ్యవసాయ వస్తువుల సేకరణ, పంపిణీ, ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్నారు.
- 1963లో నెలకొల్పిన జాతీయ సహకార అభివృద్ధి సంస్థ వ్యవసాయ వస్తువుల ఉత్పత్తి, ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్‌కు సంబంధించిన పలు కార్యక్రమాలను రూపొందిస్తుంది. వాటి అమలుకు విత్త సహాయం అందిస్తుంది. నిత్యావసర వస్తువులైన పంచదార, వంటనూనెలు, కంట్రోల్ వస్త్రం, కిరోసిన్, ఉప్పు, సాఫ్ట్ కోక్‌లు, సర్వీస్ సహకార సంస్థల ద్వారా గ్రామ ప్రాంతాలకు అందుబాటులోకి వచ్చేలా పంపిణీ మెరుగుపరుస్తుంది.

**జాతీయ స్థాయి మండళ్లు:** రబ్బరు, కాఫీ, టీ, పొగాకు, సుగంధ ద్రవ్యాలు, కొబ్బరికాయలు, నూనెగింజలు, వంటనూనెలు మొదలైన అనేక రకాల వస్తువులకు ప్రత్యేకంగా జాతీయ స్థాయి మండళ్లను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

- జాతీయ పాడి పరిశ్రమల అభివృద్ధి మండలిని నెలకొల్పింది. వరి, పప్పు ధాన్యాలు, జౌళి, జొన్నలు, పత్తి, పొగాకు, నూనె గింజలు, చెరకు మొదలైన వస్తువుల కోసం ప్రత్యేక అభివృద్ధి మండళ్లను నెలకొల్పింది. అదేవిధంగా జీడిపప్పు కోసం ఎగుమతి అభివృద్ధి మండలిని ఏర్పాటు చేసింది.

**మార్కెట్ సర్వేలు:** ప్రభుత్వం వివిధ వ్యవసాయ వస్తువులకు సంబంధించి డిమాండ్, సప్లయ్, ధరల గురించి మార్కెట్లలో సర్వేలు నిర్వహించి సమాచారాన్ని ప్రచురిస్తుంది.

**మార్కెట్ సమాచారం:** మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తుల ధరల సమాచారాన్ని రేడియో, టెలివిజన్, పత్రికల ద్వారా రైతులకు తెలియజేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. శక్తిమంతమైన సాధనంగా రూపొందుతున్నది. రైతులకు వ్యవసాయ సంబంధ సమాచారం అందించడానికి కిసాన్ కాల్ సెంటర్ పథకాన్ని 2005, జనవరి నుంచి అమలు చేస్తున్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1551 ద్వారా ఈ కేంద్రాల నుంచి సమాచారం పొందవచ్చు. – అగ్‌మార్క్ నెట్‌వర్క్ వ్యవస్థ ద్వారా ధాన్యాలు, పండ్లు కూరగాయలు, నూనెగింజలు, సుగంధ ద్రవ్యాలు, కోడిమాంసం, చేపలు, కాఫీ, టీ, పొగాకు మొదలైన అనేక రకాల ఉత్పత్తులకు సంబంధించిన వివిధ మార్కెట్ కేంద్రాల్లో అందిన పరిమాణం, రకం, కనిష్ఠ– గరిష్ఠ ధరలు మొదలైన సమాచారం ఆన్‌లైన్‌లో పొందవచ్చు.

- కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పనిచేసే వ్యవసాయ మార్కెటింగ్ తనిఖీ సంచాలకుల కార్యాలయం వ్యవసాయ మార్కెటింగ్ సమాచార వ్యవస్థ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తుంది.
- 3,244 మార్కెట్లు అనుసంధానం చేయబడ్డాయి. ఇది నిక్‌నెట్‌కు సంబంధించిన సమాచారాన్ని రోజువారీగా ఈ నెట్‌వర్క్ రైతులకు అందుబాటులో ఉంచుతుంది. జాతీయ వ్యవసాయ మార్కెట్ పటం ద్వారా పటం రూపంలో సమాచాన్ని అందిస్తుంది. వ్యవసాయ అధికారులు, రైతుల మార్కెటింగ్‌కు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ పటం, సమాచారం ఉపయుక్తంగా ఉంటుంది.
- మార్కెటింగ్ తనిఖీ, పరిశోధన, శిక్షణ: కేంద్ర ప్రభుత్వం జైపూర్‌లో జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సంస్థను 1988, ఆగస్టులో నెలకొల్పింది. వ్యవసాయ మార్కెటింగ్‌లో ప్రత్యేక శిక్షణ, పరిశోధన, విద్య, సలహా మొదలైన కార్యకలాపాలు నిర్వహిస్తుంది. జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ అట్లాస్‌కు అవసరమైన సమాచారాన్ని సేకరిస్తుంది.

**మద్దతు ధర:** కొన్ని వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ సిఫారసుల మేరకు కనీస మద్దతు ధర ప్రకటిస్తుంది. ఈ ధర కంటే మార్కెట్ ధర తగ్గినప్పుడు భారత ఆహార సంస్థ రాష్ట్ర ప్రభుత్వాల నాఫెడ్ ఆ వస్తువులను మద్దతు ధర వద్ద కొనుగోలు చేసి రైతులకు నష్టం కలగకుండా నివారిస్తున్నాయి.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్ఎండీఎఫ్‌సీలో...

**ఢిల్లీలోని నేషనల్ మైనారిటీస్ డెవలప్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎన్ఎండీఎఫ్‌సీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 10
- పోస్టులు: డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: జూన్ 1
- వెబ్‌సైట్: www.nmdfc.org

### సైంటిస్టులు...

**సీఎస్ఐఆర్- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైక్రోబయల్ టెక్నాలజీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 3
- పోస్టులు: గ్రేడ్–4 సైంటిస్ట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 4
- వెబ్‌సైట్: https://www.imtech.res.in

### ఎన్ఎల్‌సీలో...

**ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 171
- పోస్టులు: జూనియర్ ఓవర్‌మ్యాన్ (ట్రెయినీ), మైనింగ్ సర్దార్
- అర్హతలు: సంబంధిత బ్రాంచీలో డిగ్రీ/ డిప్లొమా ఉత్తీర్ణత
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 4
- వెబ్‌సైట్: https://www.nlcindia.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- గ్రూప్–డి,ఆర్.ఆర్.బి :సైన్స్ అండ్ టెక్నాలజీ, హిస్టరీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

## గ్రూప్-డీ, ఆర్ఆర్‌బీ ప్రత్యేకం

### కరెంట్ అఫైర్స్

# హన్సా-3 శిక్షణ విమానాన్ని ఏ సంస్థ అభివృద్ధి చేసింది?

1. ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రారంభించిన వన్ స్టేట్ వన్ ఆర్ఆర్‌బీ వ్యూహంలో భాగంగా ప్రతిపాదిత ఏకీకరణ తర్వాత దేశంలో మిగిలి ఉన్న మొత్తం గ్రామీణ బ్యాంకుల సంఖ్య ఎంత?
   1) 43 2) 30 3) 25 4) 28
2. పోషణ్ అభియాన్‌కు సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి.
   ఎ. పోషణ్ అభియాన్‌ను భారత ప్రభుత్వం 2018, మార్చి 8న ప్రారంభించింది
   బి. ఇది ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది
   1) ఎ 2) బి
   3) ఎ, బి 4) ఎ, బి కాదు
3. 2025లో ఆయుష్మాన్ భారత్ జన్ ఆరోగ్య యోజనను అమలు చేసిన 35వ రాష్ట్రం/ కేంద్రపాలిత ప్రాంతం ఏది?
   1) పంజాబ్ 2) హర్యానా
   3) న్యూఢిల్లీ 4) రాజస్థాన్
4. ప్రధానమంత్రి ముద్రా పథకం 2025, ఏప్రిల్ 8 నాటికి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. భారత ప్రభుత్వం తరుణ్ ప్లస్ రుణాలను ప్రవేశపెట్టింది. తరుణ్ ప్లస్ కింద ఎంత వరకు రుణం అందిస్తారు?
   1) రూ.20 లక్షలు
   2) రూ.10 లక్షలు
   3) రూ.50 లక్షలు
   4) రూ.15 లక్షలు
5. హరప్పా శకం నాటి రెండు ప్రదేశాలను రక్షిత పురావస్తు ప్రదేశాలుగా ఏ రాష్ట్రం ప్రకటించింది?
   1) పంజాబ్ 2) హర్యానా
   3) రాజస్థాన్ 4) గుజరాత్
6. ఆసియా క్రికెట్ కౌన్సిల్ నూతన అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
   1) ఇమ్రాన్ ఖాన్ 2) మోసిన్ నఖ్వీ
   3) వసీం అక్రమ్ 4) షమీ సిల్వ
7. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 7–10 వరకు స్లోవేకియాతో పాటు ఏ దేశాన్ని సందర్శిస్తారు?
   1) పోర్చుగల్ 2) ఫ్రాన్స్
   3) జర్మనీ 4) ఇటలీ
8. ఏ రాష్ట్రంలోని కార్వార్ నేవల్ బేస్ వద్ద హిందూ మహాసముద్ర నౌక సాగర్‌గా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఐఎన్ఎస్ సునన్యను జెండా ఊపి ప్రారంభించారు?
   1) ఒడిశా 2) కర్ణాటక
   3) తమిళనాడు 4) మహారాష్ట్ర
9. ప్రధాని మోదీ శ్రీలంక పర్యటన సందర్భంగా భారత్, శ్రీలంక మధ్య ఎన్ని అవగాహన ఒప్పందాలు కుదిరాయి?
   1) 8 2) 7
   3) 10 4) 5
10. ఇంగ్లండ్‌లో జరిగిన శాండ్ వరల్డ్స్ ఇంటర్నేషనల్ శాండ్ ఆర్ట్స్ ఫెస్టివల్‌లో కళ, సంస్కృతిల అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతిష్ఠాత్మక ఫ్రాడ్ డారింగ్టన్ అవార్డుతో ఎవరిని సత్కరించారు?
    1) జితేంద్ర హరిపాల్
    2) సుదర్శన్ సాహు
    3) కైలాష్ చంద్రమెహర్
    4) సుదర్శన్ పట్నాయక్
11. 2025, ఏప్రిల్‌లో సీషెల్స్‌కు మొదటి ట్రై సర్వీసులు పూర్తి మహిళా ప్రదక్షిణ సెయిలింగ్ యాత్ర 'సముద్ర ప్రదక్షిణ' ప్రారంభించిన నౌక పేరు?
    1) త్రివేణి
    2) గోమతి
    3) విశాఖపట్నం
    4) ఐఎన్ఎస్ సూరత్
12. ప్రపంచ వాతావరణ చర్యలను వేగవంతం చేయడానికి గ్లోబల్ క్లైమేట్ కౌన్సిల్‌ను నూతన అంతర్జాతీయ సంస్థగా ప్రతిపాదించిన దేశం ఏది?
    1) రష్యా 2) బ్రెజిల్
    3) ఆస్ట్రియా 4) ఇండియా
13. విమాన వస్తువులపై ఆసక్తి రక్షణ బిల్లు 2025, ఏవియేషన్ ఫైనాన్స్, లీజింగ్‌కు సంబంధించిన ఏ అంతర్జాతీయ ఒప్పందంపై ఆధారపడి ఉంటుంది?
    1) Montreal protocol
    2) Warsaw convention
    3) Captown convention
    4) Geneva convention on Air Transport
14. భారత ఎగుమతి సంస్థల సమాఖ్య నూతన అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
    1) అశ్విని కుమార్
    2) ఎస్సీ రల్హన్
    3) రవికాంత్
    4) అజయ్ భూషణ్
15. హన్సా–3 శిక్షణ విమానాన్ని ఏ సంస్థ రూపొందించి అభివృద్ధి చేసింది?
    1) హిందుస్థాన్ ఏరోనాటిక్ లిమిటెడ్
    2) ఇస్రో
    3) సీఎస్ఐఆర్– నేషనల్ ఏరోస్పేస్ ల్యాబొరేటరీస్
    4) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్
16. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ పూనమ్ గుప్తాను కేంద్రం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్‌గా ఎంతకాలానికి నియమించింది?
    1) 5 సం. 2) 4 సం.
    3) 3 సం. 4) 2 సం.
17. భారత ప్రధాని ఏప్రిల్ 3, 4 తేదీల్లో థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన ఎన్నో BIMSTEC శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు?
    1) 8 2) 6 3) 9 4) 5
18. వక్ఫ్ సవరణ బిల్లు 2025 లోక్‌సభలో ఏప్రిల్ 2న ఆమోదం పొందింది. ఈ చట్టం ఏ వక్ఫ్ చట్టాన్ని సవరించడానికి ప్రయత్నిస్తుంది?
    1) 2024 2) 1952
    3) 2013 4) 1995

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 1 | 3. 3 | 4. 1 |
| 5. 2 | 6. 2 | 7. 1 | 8. 2 |
| 9. 2 | 10. 4 | 11. 1 | 12. 2 |
| 13. 3 | 14. 2 | 15. 3 | 16. 3 |
| 17. 2 | 18. 4 | | |

1. థామస్ కుక్ ఇండియా విదేశీ మారక వ్యాపారానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) రణ్‌వీర్ సింగ్
   2) ఆయుష్మాన్ ఖురానా
   3) కార్తీక్ ఆర్యన్
   4) వరుణ్ ధావన్
2. నూతన ఆర్బీఐ గవర్నర్ సంతకంతో ఏ డినామినేషన్లు జారీ అవుతాయి?
   1) రూ.100 & రూ.2000
   2) రూ.20 & రూ.50
   3) రూ.200 & రూ.1000
   4) రూ.10 & రూ.500
3. 2024, మార్చి నాటికి ఏ రాష్ట్రంలో అత్యధిక అటవీ ఆక్రమణలు ఉన్నట్లు నివేదికలో తెలిపారు?
   1) అసోం 2) కర్ణాటక
   3) ఒడిశా 4) మధ్యప్రదేశ్
4. మహిళ సాధికారత కోసం అసోంలో ప్రారంభించిన పథకం పేరు?
   1) మహిళా శక్తి యోజన
   2) అసోం ఉద్యోగ్ మిషన్
   3) ముఖ్యమంత్రి మహిళా ఉద్యైత అభియాన్
   4) నారీ సమర్థ్ యోజన
5. NELS సహకారంతో ఏ ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్ 'ఈ–బ్యాంక్ గ్యారెంటీ' సేవలను ప్రారంభించింది?
   1) కర్ణాటక వికాస్ గ్రామీణ బ్యాంక్
   2) కేరళ గ్రామీణ బ్యాంక్
   3) ప్రగతి కృష్ణ గ్రామీణ బ్యాంక్
   4) ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్
6. మహిళా వ్యవస్థాపకులు, చిన్న రైతులకు రుణాలు అందించే మైక్రోఫైనాన్స్ సంస్థలు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకు ఆర్థిక సాయం అందించే లక్ష్యంతో సిటీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సామాజిక రుణ సౌకర్యం మొత్తం ఎంత?
   1) రూ. 195 మిలియన్ డాలర్లు
   2) రూ.250 మిలియన్ డాలర్లు
   3) రూ.295 మిలియన్ డాలర్లు
   4) రూ.350 మిలియన్ డాలర్లు
7. అంతర్జాతీయ అభివృద్ధి, శాంతి క్రీడా దినోత్సవం ఏటా ఏప్రిల్ 6న నిర్వహిస్తారు. 2025 థీమ్ ఏమిటి?
   1) Sport for all:Unity in Diversity
   2) Power of Sport to Unite Nations
   3) One World One Team
   4) Levelling the Playing field: Sport for Social Inclusion
8. 3.2 మీటర్ల అపర్చర్ రేడియో, మిల్లీమీటర్ వేవ్ టెలిస్కోప్ అయిన 'త్రీ గొర్జె అంటార్కిటిక్ ఐ'ను ఏ దేశం ప్రారంభించింది?




   1) చైనా 2) రష్యా
   3) ఇండియా 4) అమెరికా
9. ఏప్రిల్‌లో 2000 సంవత్సరాల పురాతన మెగాలిథిక్ అవశేషాలను కనుగొన్నట్లు ఏ రాష్ట్రం తెలిపింది?
   1) కర్ణాటక 2) కేరళ
   3) తమిళనాడు 4) ఒడిశా
10. అంతరిక్ష పరిశోధన వేదిక పీఎస్ఎల్‌వీ ఆర్బిటాల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్–4 ను ఏ అంతరిక్ష సంస్థ అభివృద్ధి చేసింది?
    1) యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ
    2) ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్
    3) జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ
    4) చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్
11. పోషణ్ పఖ్వాడా ఏడో ఎడిషన్ ఏప్రిల్ 8 నుంచి 22 వరకు జరుగుతుంది. ఈ కార్యాక్రమానికి ఏ మంత్రిత్వ శాఖ బాధ్యత వహిస్తుంది?
    1) మహిళా, బాలల అభివృద్ధి శాఖ
    2) సమాచార, ప్రసార శాఖ
    3) ఆరోగ్య శాఖ
    4) హోంశాఖ
12. ఏప్రిల్ 8 నాటికి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కేంద్ర ప్రభుత్వ పథకం?
    1) స్టాండప్ ఇండియా
    2) ప్రధాన్‌మంత్రి ముద్ర యోజన
    3) ప్రధాన్‌మంత్రి జన్‌ధన్ యోజన
    4) పీఎం కిసాన్ యోజన
13. ఏప్రిల్‌లో రాష్ట్రపతి ముర్ముకు గౌరవ పౌరాలిగా ఏ యూరోపియన్ నగరం గుర్తింపు ఇచ్చింది?
    1) లిస్బన్ 2) మాడ్రిడ్
    3) పోర్టో 4) బుడాపెస్ట్
14. భారత్ కనెక్ట్ ఉపయోగించి భారత మొదటి బీ2బీ కలెక్షన్ సొల్యూషన్‌ను ప్రారంభించిన బ్యాంక్ ఏది?
    1) ఐసీఐసీఐ బ్యాంక్
    2) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
    3) యాక్సిస్ బ్యాంక్
    4) కొటాక్ బ్యాంక్
15. కేంద్రం పెన్షనర్లకు అంటే అఖిల భారత సర్వీస్ అధికారులు మాజీ పార్లమెంట్ సభ్యులు హైకోర్టు, సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులకు పెన్షన్లు పంపిణీ చేయడానికి సెంట్రల్ పెన్షన్ అకౌంటింగ్ ఆఫీస్ ఏ బ్యాంకుకు అధికారం ఇచ్చింది?
    1) ఐసీఐసీఐ బ్యాంక్
    2) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
    3) యాక్సిస్ బ్యాంక్
    4) ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 4 | 3. 4 | 4. 3 |
| 5. 1 | 6. 3 | 7. 4 | 8. 1 |
| 9. 2 | 10. 2 | 11. 1 | 12. 2 |
| 13. 1 | 14. 3 | 15. 4 | |

1. 1994లో రువాండాలో టూట్సీలపై జరిగిన మారణహోమానికి సంబంధించిన అంతర్జాతీయ ప్రతిబింబ దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?
   1) ఏప్రిల్ 6 2) ఏప్రిల్ 5
   3) ఏప్రిల్ 7 4) ఏప్రిల్ 8
2. మొదటి హిమాలయన్ హై ఆల్టిట్యూడ్ అట్మాస్ఫియరిక్, క్లైమేట్ సెంటర్ ఎక్కడ ప్రారంభించారు?
   1) ఉదంపూర్ (జమ్మూకశ్మీర్)
   2) డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్)
   3) ముస్సోరి (హిమాచల్‌ప్రదేశ్)
   4) గ్యాంగ్‌టక్ (సిక్కిం)
3. ఎలక్ట్రానిక్ భాగాల తయారీని ప్రోత్సహించడానికి మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇటీవల ప్రారంభించిన పథకం పేరు?
   1) Smart Components Initiative
   2) Electronics Components Manufacturing
   3) Passive Electronics Growth Scheme
   4) Atmanirbhar Tech Mission
4. చట్టపరంగా తప్పనిసరి అయిన జననాలు, మరణాలను సకాలంలో నివేదించకపోవడంపై భారత రిజిస్ట్రార్ జనరల్ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను హెచ్చరించింది. భారత రిజిస్ట్రార్ జనరల్ ఏ మంత్రిత్వ శాఖ కింద పని చేస్తుంది?
   1) చట్టం, న్యాయ శాఖ
   2) పార్లమెంటరీ వ్యవహారాల శాఖ
   3) రక్షణ శాఖ 4) హోంశాఖ
5. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు?
   1) ఏప్రిల్ 8 2) ఏప్రిల్ 9
   3) ఏప్రిల్ 10 4) ఏప్రిల్ 11
6. పంచాయతీ అభివృద్ధి సూచిక ప్రకారం అత్యధిక సంఖ్యలో ఫ్రంట్ రన్నర్ గ్రామ పంచాయతీలు ఉన్న రాష్ట్రం?
   1) మహారాష్ట్ర 2) తెలంగాణ
   3) గుజరాత్ 4) పశ్చిమబెంగాల్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 1 | 3. 2 | 4. 4 |
| 5. 3 | 6. 3 | | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

